:: "శ్రీమద్రామాయణం – **బా ల కాం డ** – సకలసంపత్ప్రదం"

:: రచన : శ్రీ త్యాగరాజ స్వామివారి కృతి :: (21.05.2022) ::

:: గానం : డా॥ కొల్లూరు వందన, అధ్యాపకురాలు, ఎస్.వి. సంగీత నృత్య కళాశాల, తి.తి.దే. ::

**01.** పల్లవి : సాధించెనే ఓ మనసా .... । సాధించెనే ఓ మనసా .... ।
సాధించెనే ఓ మనసా .... । సాధించెనే ఓ మనసా .... ।
॥ సాధించెనే ॥

**02.** అనుపల్లవి : బోధించిన సన్మార్గ వచనముల । బొంకు జేసి తా బట్టినపట్టు ॥
బోధించిన సన్మార్గ వచనముల । బొంకు జేసి తా బట్టినపట్టు ॥
॥ సాధించెనే ॥

**03.** చరణం : దేవకి వసుదేవుల నేగించినటు ॥ దేవకి వసుదేవుల నేగించినటు ॥
॥ సాధించెనే ॥

**04.** చరణం : రంగేశుడు సద్గంగా జనకుడు సంగీత సంప్రదాయకుడు ॥ ॥ సాధించెనే ॥
గోపీజన మనోరథ మొసంగ లేకనే గేలియు జేసేవాడు ॥ ॥ సాధించెనే ॥

**05.** చరణం : వనితల సదా సొక్క జేయుచును మ్రొక్క జేసె పరమాప్తుడదియుగాక ।
యశోద తనయుడంచు ముదంబునను ముద్దు బెట్ట నవ్వుచుండు హరి ॥
॥ సాధించెనే ॥

**06.** చరణం : పరమ భక్తవత్సలుడు సుగుణ పారావారుండాజన్మ మనఘుడీ ।
కలిబాధల దీర్చువాడనుచు నే హృదంబుజమున జూచుచుండగ ॥
॥ సాధించెనే ॥

**07.** చరణం : హరే రామచంద్ర రఘుకులేశ మృదు సుభాష శేష శయన ।
పరనారీ సోదరాజవిరాజ తురగరాజ రాజనుత నిరామయాపఘన ।
సరసీరుహ దళాక్ష యనుచు వేడుకొన్న నన్ను తా బ్రోవకను ॥
॥ సాధించెనే ॥

**08.** చరణం : శ్రీ వేంకటేశ సుప్రకాశ సర్వోన్నత సజ్జన మానస నికేతన ।
కనకాంబరధర లసన్మకుట కుండల విరాజిత హరే యనుచు ।
నే పొగడగా త్యాగరాజ గేయుడు మానవేంద్రుడైన రామచంద్రుడు ॥
॥ సాధించెనే ॥

**09.** అనుబంధం : సమయానికి తగు మాటలాడెనే । సద్భక్తుల నడత లిట్లనెనే ।
అమరికగా నాపూజ గొనెనే । అలుగ వద్దనెనే ।
విముఖులతో జేర బోకుమనెనే । వెతగల్గితె తాళుకొమ్మనెనే ।
దమశమాది సుఖదాయకుడగు । శ్రీ త్యాగరాజ నుతుడు చెంతరాకనే ॥
॥ సాధించెనే ॥

\- - -